# ప్రైవేటు రంగంలో విభిన్న సామర్థ్యం గలిగిన వారికి ఉపాధి కల్పనా పథకం – సంస్థలకు ప్రోత్సాహాలు

**నెంబరు 2-4/2007-DDIII (Vol. II)**

**భారత ప్రభుత్వం**

**సామాజిక న్యాయం మరియు సాధికార మంత్రిత్వ శాఖ**

**( విభిన్న సామర్థ్యం విభాగం)**

శాస్త్రి భవన్ , న్యూఢిల్లీ

తేది 26, ఫిభ్రవరి, 2008

To

1. కార్యదర్శులు, అన్ని మంత్రిత్వ శాఖలు / భారత ప్రభుత్వంలోని విభాగములు
2. ముఖ్య కార్యదర్శులు, అన్ని రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు
3. కార్యదర్శి (ఇంచార్జ్) , అంగ వికలత్వ విషయాలు / కార్యదర్శి (పరిశ్రమలు) , అన్ని రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు
4. అంగ వికలత్వం కలిగిన రాష్ట్ర కమిషనర్లు, ,అన్ని రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు
5. సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని అన్ని జాతీయ సంస్థలు మరియు ఇతర సంస్థలు
6. సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాలు (DDRCs)
7. సాధారణ కార్యదర్శి, పి.హెచ్ డి వాణిజ్య మరియు పరిశ్రమల ఛాంబర్ , పి.హెచ్ డి హౌస్ , 4/2 సిరి పరిశ్రమల ఏరియా,ఆగష్టు క్రాంతి మార్గ్ , న్యూఢిల్లీ
8. సాధారణ కార్యదర్శి, ASSOCHAM, 1, సామాజిక కేంద్రం , జమ్రుద్ పూర్ , కైలాష్ కాలనీ, న్యూఢిల్లీ
9. ప్రధాన సంచాలకులు, సి.ఐ.ఐ. , మాథోస్ సౌంధి సెంటర్, 23, ఇన్స్టిట్యూషనల్ ఏరియా, లోధి రోడ్, న్యూఢిల్లీ
10. సాధారణ కార్యదర్శి , ఫిక్కీ (FICCI), ఫెడరేషన్ హౌస్, టాన్సెన్ మార్గ్ , న్యూఢిల్లీ
11. అంగ వికలత్వంపై పనిజేస్తున్న అన్ని స్వచ్ఛంధ సంస్థలు

**విషయము : - విభిన్న సామర్ధ్యం కలిగిన వారికి ఉపాధి కల్పించిన ప్రైవెట్ రంగ సంస్థలకు ప్రోత్సాహాల ఇవ్వడం గురించి**

ఆర్యా !

విభిన్న సామర్ధ్యత కలిగిన వారి పునరావాసం విషయంలో నేను సూచించే అతి ముఖ్యమైన అంశం ఏమిటంటే అట్టి వారి ఆర్థిక పునరావాసం ఉపాధి కల్పన ద్వారా లేదా స్వయం ఉపాధి అందించడం ద్వారా సాధించవచ్చు. ప్రభుత్వ పరంగా విభిన్న సామర్ధ్యత కలిగిన వారికి స్వయం ఉపాధి కల్పనకు వారికి సాంకేతిక శిక్షణ అందించడం మరియు జాతీయ వికలాంగులు మరియు అభివృద్ధి కార్పొరేషన్ (NHFDC) ద్వారా వడ్డీ రాయితీ కలిగిన ఋణాలు అందివ్వడం జరుగుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ విధానం ద్వారా విభిన్న సామర్ధ్యత కలిగిన వారికి ఉపాధి కల్పించడం జరుగుతోంది. సెక్షన్ 33 ప్రకారం అంగ వికలత్వం కలిగిన వారికి (సమాన అవకాశాలు, హక్కుల రక్షణ మరియు పూర్తి భాగస్వామ్యం),1995 చట్టం గుర్తింపబడిన కొన్ని ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్లు కల్పిస్తోంది. ( 1 శాతం చొప్పున గ్రుడ్డివారికి, వినికిడి సమస్య ఉన్న వారికి, పాక్షిక అంగ వైకల్యం కలిగి నడవలేని వారికి) . ప్రభుత్వ సంస్థలలోను మరియు ప్రభుత్వ రంగ సంస్థలలోనూ ఇది వర్తిస్తుంది. అదేగాక విస్తరిస్తున్న ప్రైవేట్ రంగంలో విభిన్న సామర్ధ్యత కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు పెంచేందుకుగాను, అలా ఉద్యోగం ఇచ్చినఆయా సంస్థలకు ప్రోత్సాహాలను అందివ్వడం జరుగుతోంది.

విభిన్న సామర్ధ్యత కలిగిన వారికి (సమాన అవకాశాలు, హక్కుల రక్షణ మరియు పూర్తి భాగస్వామ్యం),1995 చట్టం 2. సెక్షన్ 41 ప్రకారం మొత్తం పని వారిలో కనీసం 5 శాతం మంది కన్నా ఉద్యోగం కల్పించిన ప్రైవేట్ సంస్థలకు , కంపెనీలకు ప్రభుత్వ పరంగా ప్రోత్సహాలు అందివ్వడం జరుగుతుంది. 2006 నుండి అమలులోకి వచ్చిన జాతీయ వికలాంగుల విధానం కూడా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియ జెప్పింది. దీని ప్రకారం విభిన్న సామర్ధ్యత కలిగిన ఉద్యోగాలు కల్పించే సంస్థలకు ప్రోత్సహాలు ఇవ్వడం,అవార్డులు ఇవ్వడం, పన్నులు మినహాయించడం మొదలగునవి చేపట్టాలని నిర్దేషించినది. ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో సంఘటిత రంగంలో కూడా విభిన్న సామర్ధ్యత కలిగిన వారికి ఉద్యోగాల కల్పన పథకం గురించి ప్రకటించారు.

3. ప్రైవేటు రంగంలో విభిన్న సామర్ధ్యత కలిగిన వారికి ఉపాధి కల్పించే సంస్థలకు రాయితీలు , ప్రోత్సాహాలు ఇచ్చే పథకాన్ని ప్రభుత్వం ఆమోదించినది. పథక వివరములు ఇందు వెంట జతపరచడమైనది. ఈ పథకం క్రింద ప్రైవెటు రంగంలో పని చేస్తున్న విభిన్న సామర్ధ్యత కలిగిన ఉద్యోగులు విభిన్న సామర్ధ్యత కలిగిన వారికి (సమాన అవకాశాలు, హక్కుల రక్షణ మరియు పూర్తి భాగస్వామ్యం),1995 చట్టం మరియు జాతీయ అంగ వికలత్వం, మానసిక వికలత్వం మరియు వివిధ రకాల అంగవైకల్యం కల వారి సంక్షేమ ట్రస్టు చట్టం, 1999 పరిధిలోకి వస్తారు. దీని ప్రకారం ప్రైవేటు రంగంలో నెల వేతనం రూ.25,000 లు తీసుకొంటూ ఉంటే దానిని

ప్రభుత్వం సంస్థలకు తిరిగి ఇవ్వడం జరుగుతుంది. 1 ఏప్రిల్ 2008 తరువాత చేరిన విభిన్న సామర్ధ్యత కలిగిన అందరి ఉద్యోగులకు ఈ పథకం వర్తిస్తుంది.

4. నేను కోరేది ఏమిటంటే పై తెలిపినట్టు మీరందరూ ఈ పథకం వివరములను అన్ని సంబంధితులకు అంటే ఉపాధి కల్పనా కేంద్రాలు, రాష్ట్ర వాణిజ్య మరియు పరిశ్రమల ఛాంబర్స్ , జిల్లా పరిశ్రమల కేంద్రాలు, ప్రత్యేక ఉఫాధి కల్పనా కేంద్రాలు, వృత్తి శిక్షణా కేంద్రాల దృష్టికి తీసుకువచ్చి విభిన్న సామర్ధ్యం కలిగిన వారు ప్రైవేటు రంగంలోని అన్నిరకాల ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి గాను తోడ్పడగలరని ఆశిస్తున్నాను.

5. ఈ పథకం అమలులో ఏదైనా సమస్యను ఎదుర్కొన్నా మీరు ఈ క్రింది వారికి దృష్టికి తీసుకు రావచ్చును. శ్రీ అశిష్ కుమార్ , డిప్యూటీ డైరక్టర్ జనరల్ , సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, రూమ్ నెంబరు 610, 'A' వింగ్, శాస్త్రి భవన్ , న్యూఢిల్లీ 110001.( ఫోన్ నెంబర్లు 23383853 (ఆఫీసు) మరియు ఈ మెయిల్ kmashish@nic.in].

6. ఇది సమగ్ర ఆర్ధిక విభాగము వారి ID No. 3118/DS(F) తేది 25.2.2008 వారి ఉత్వర్వులను అనుసరించి జారీ చేయబడినది.

ఇట్లు భవదీయుడు

సంతకం/-

( ఆర్.కె. మాగ్గో)

కార్యదర్శి కి లోబడి

నకలు జతపరిచినది

1. కార్యదర్శి, ఉపాధి కల్పనా మరియు లేబర్ మంత్రిత్వ శాఖ, సహరామ్ శక్తి భవన్ ,న్యూఢిల్లీ, దీంతో పాటు వారిని కోరేదేమిటంటే ఈ పథకం వివరములు అన్ని సంబంధిత శాఖల దృష్టికి తీసుకు రావాలని మరియు. ఉద్యోగుల భవిష్యనిధి మరియు ఉద్యోగులు రాష్ట్ర బీమా పథకాలలో నిబంధనలు మరియు అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలని కోరడం జరిగింది . ఈ పథకం పై తెలిపిన ప్రకారం ప్రభుత్వ ఆమోదం పొందినదని తెలుపడమైనది. దీనికి సంబంధించి letters No. R-11011/1/07-SSII dated 16th January, 2008 and No.S-38025/2/2007-SSI dated 28th January, 2008 ను పరిశీలించ వలసినదిగా కోరడమైనది.

2. కార్యదర్శి,( వ్యయం), ఆర్ధిక మంత్రిత్వ శాఖ, వ్యయ విభాగము. నార్త్ బ్లాక్ , న్యూఢిల్లీ,

3. కార్యదర్శి, ప్రణాళికా కమీషన్ ,యోజనా భవన్ , న్యూఢిల్లీ,

4. కార్యదర్శి, వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ, పరిశ్రమల విధానం మరియు అభివృద్ధి విభాగం, ఉద్యోగ భవన్ , న్యూఢిల్లీ, మరియు వారికి సంబంధించిన అందరి దృష్టికి తీసుకురావాలసినదిగా కోరడమైనది.
5. సంయుక్త కార్యదర్శి, ప్రధాన మంత్రి కార్యాలయం, సౌత్ బ్లాక్, న్యూఢిల్లీ,110011
6. సంయుక్త కార్యదర్శి మరియు ఆర్థిక సలహాదారు, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, శాస్త్రి భవన్ , న్యూఢిల్లీ
7. ప్రణాళికా కమీషన్ , సామాజిక న్యాయ విభాగం , యోజనా భవన్ , న్యూఢిల్లీ,
8. ప్రణాళికా కమీషన్ , పి.యం.డి. విభాగం, యోజనా భవన్ , న్యూఢిల్లీ,
9. కేంద్ర భవిష్యనిధి కమీషనర్, భవిష్య నిధి భవన్ , 14, భికైజీ కామా ప్యాలెస్ , న్యూఢిల్లీ, 110 066 – అవసరమైన చర్యల నిమిత్తం
10. సాధారణ సంచాలకులు, ఇ.యస్.ఐ.సి., పంచదీప్ భవన్ , సి.ఐ.జి. రోడ్ , బాలభవన్ దగ్గర, న్యూఢిల్లీ, 110 002 – అవసరమైన చర్యల నిమిత్తం
11. సమగ్ర ఆర్థిక విభాగము, శాస్త్రి భవన్ , న్యూఢిల్లీ –ఈ పథకాని ప్రచారానికి డిమాండు గ్రాంటుల బడ్జెట్ క్రింద కొత్తగా ఉప పద్దులను ప్రారంభించాలని వారిని కోరడం జరిగింది.

వీరికి కూడా నకలు పంపడమైనది

1. కార్యదర్శి (యస్ .జె మరియు .ఇ) వారి పి.పి.యస్ గార్కి
2. కార్యదర్శి ( ఎ.యస్ ) వారి పి.పి.యస్ గార్కి
3. డి.డి.యస్ వారి పి.యస్ గార్కి

సంత/-

(( ఆర్.కె. మాగ్గో)

కార్యదర్శి కి లోబడి

**ప్రైవేటు రంగంలో విభిన్న సామర్థ్యం గలిగిన వారికి ఉపాధి కల్పనా పథకం**

(SCHEME FOR PROVIDING EMPLOYMENT TO PERSONS WITH DISABILITIES IN THE PRIVATE SECTOR)

ప్రభుత్వం ఆమోదించిన ప్రైవేటు రంగంలో విభిన్న సామర్థ్యం కలిగిన వారికి ఉద్యోగాలు కల్పించే సంస్థలకు ప్రోత్సాహాలు కల్పించే పథకం ఈ క్రింది విషయాలను అనుసరించి పనిచేస్తుంది.

i. 11 వ వార్షిక ప్రణాళికా వ్యయ మొత్తం రూ 1800 కోట్లు

ii. ఈ పథకం ప్రైవేటు రంగానికి మాత్రమే వర్తిస్తుంది

iii. సాలీనా ఒక లక్ష ఉద్యోగాలు కల్పించడం

iv. ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న విభిన్న సామర్థ్యత కలిగిన మరియు నెలకు రూ. 25,000 వరకు వేతనం పొందుతున్న వారికి ఈ పథకం వర్తిస్తుంది.

v. ప్రోత్సాహాలు : మొదటి మూడు సంవత్సరాల పాటు భవిష్యనిధికి మరియు ఉద్యోగులరాష్ట్ర భీమాకు సంస్థలు చెల్లించవలసిన భవిష్యనిధి వాటాను ప్రభుత్వమే చెల్లిస్తుంది. అలాగే నిర్వహణా ఖర్చులు క్రింద వేతనంలో 1.1 శాతం భవిష్యనిధి మరియు ఇతర చిల్లరవ్యయాల (EPF&MP) చట్టం ప్రకారం సంస్థనే భరించవలసి ఉంటుంది.

2. నిబంధనలు:-

1. ఈ పథకం విభిన్న సామర్థ్యం కలిగిన వారికి ఈ క్రింది సూచనలను అనుసరించి వర్తిస్తుంది ..
    a. విభిన్న సామర్థ్యత కలిగిన వారికి 1995 చట్టం మరియు జాతీయ అంగ వికలత్వం (సమాన అవకాశాలు, హక్కుల రక్షణ మరియు పూర్తి భాగస్వామ్యం), మానసిక వికలత్వం మరియు వివిధ రకాల అంగవైకల్యం కల వారి సంక్షేమ ట్రస్టు చట్టం, 1999 పరిధిలలోకి వచ్చే వారు.
    b. 1952 భవిష్యనిధి మరియు ఇతర ప్రోవిజన్స్ చట్టం ప్రకారం, మరియు ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థల 1948 చట్టం మేరకు భవిష్యనిధి (EPF) మరియు ఉద్యోగులు రాష్ట్ర బీమా సంస్థల (ESI) లోనమోదు అయిన భారతదేశంలోని అన్ని ప్రైవేటు రంగంలోని సంస్థలు ఈ పథకం పరిధిలోనికి వస్తాయి. అలాగే జమ్ము, కాశ్మీర్ రాష్ట్రంలో 1961 జమ్ము, కాశ్మీర్ భవిష్యనిధి మరియు ఇతర ప్రోవిజన్స్ చట్టం ప్రకారం భవిష్యనిధి (EPF) లో నమోదు కాబడిన సంస్థలు ఈ పరిధిలోనికి వస్తాయి.
    c. 1-4.2008 తరువాత చేరిన వారు
2. విభిన్న సామర్థ్యత కలిగిన వారికి 1995 చట్టం మరియు జాతీయ అంగ వికలత్వం (సమాన అవకాశాలు, హక్కుల రక్షణ మరియు పూర్తి భాగస్వామ్యం), మానసిక వికలత్వం మరియు వివిధ రకాల అంగవైకల్యం కల వారి సంక్షేమ ట్రస్టు చట్టం, 1999 చట్టాల మేరకు సంబంధిత అధికారులు జారీ చేసిన ఉద్యోగి తనకు గల అంగ వికలత్వం ధృవీకరణ పత్రాన్ని మొదటిసారి ఈ భవిష్యనిది మరియు ఉద్యోగులు రాష్ట్ర బీమా సంస్థల నుండి లబ్ది పొందే ముందు అందజేయవలసి ఉంటుంది.
3. ప్రభుత్వం నేరుగా సంస్థలు చెల్లించవలసిన భవిష్యనిధి వాటాను 1952 భవిష్యనిధి మరియు ఇతర ప్రోవిజన్స్ చట్టం ప్రకారం మేరకు మరియు ఉద్యోగులు రాష్ట్ర బీమా చట్టం 1948 గరిష్టంగా మూడు

సంవత్సరాలకు ఈ పథకంలో చెల్లించడము జరుగుతుంది. అలాగే నిర్వహణ ఖర్చులకు గాను సంబంధిత ఉద్యోగుల వేతనాలలో 1.1 శాతం మేరకు ఎప్పటిలాగానే సంస్థలే చెల్లించవలసి ఉంటుంది.

3. సామాజిక న్యాయం మరియు సాధికార మంత్రిత్వ శాఖ ఈ పథకం క్రింద ఒకేసారి పెద్దమొత్తంలో ముందస్తుగానే భవిష్యనిధి సంస్థకు మరియు ఉద్యోగుల రాష్ట్ర బీమా కార్పోరేషన్ కు చెల్లిస్తారు. ఈ మొత్తంనుండి సంస్థల నుండి వచ్చే వ్యక్తిగత వివరములకు సరిజేస్తారు. కాలానుగుణంగా పై సంస్థలలోని మొత్తాన్ని తిరిగి నింపుతుంటారు. కొత్తలో రెండు సంస్థలు చెరి రూ. 5 కోట్ల రూపాయల మేర ఈ మొత్తం ఉంటుంది. అవసరానికి అనుగుణంగా మార్పు చేసే అవకాశం ఉంది. ముందస్తుగా చెల్లించు మొత్తాలను ఉన్నత స్థాయి కమిటి ఆధ్వర్యంలో త్రైమాసిక పద్ధతిలో సమీక్ష చేయడం జరుగుతుంది.

4. ఈ పథకాన్ని పరిశీలించుటకు గాను సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మరియు ఉపాధి మరియు లేబర్ మంత్రిత్వ శాఖల ఉమ్మడి నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటి ఏర్పడుతుంది. ఈ కమిటిలో ఈ క్రింది వారందరూ సభ్యులుగా ఉంటారు.

i. కార్యదర్శి, ఉపాధి మరియు లేబర్ మంత్రిత్వ శాఖ - అధ్యక్షులు
ii. కార్యదర్శి, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ –సహ అధ్యక్షలు
iii. సంయుక్త కార్యదర్శి, ఉపాధి మరియు లేబర్ మంత్రిత్వ శాఖ–సభ్యులు
iv. ముఖ్య భవిష్యనిధి కమీషనర్, భవిష్యనిధి సంస్థ - సభ్యులు
v. కమీషనర్ , ఉద్యోగులు రాష్ట్ర బీమా సంస్థ –సభ్యులు
vi. సంయుక్త కార్యదర్శులు మరియు ఆర్థిక సలహాదారులు , సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మరియు ఉపాధి మరియు లేబర్ మంత్రిత్వ శాఖలు
vii. సంయుక్త కార్యదర్శి స్థాయిలోని అధికారి సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ

5. ఈ కమిటీ అవసరానికి అనుగుణంగా కనీసం మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తుంది. సులభంగా పథక నిర్వహణకు అవసరమైన పలు విషయాలను చర్చిస్తుంది.